మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 16 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



# మోగిన ఎన్నికల నగారా




## 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు..

- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏదుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. మిగతా 2లో..






# “నీవు నేర్పిన విద్యయే కదా నీరజాక్ష”

ప్రస్తుతం బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు పై పద్యం చక్కగా వర్తిస్తుంది..

లోకోక్తి చిలుకమర్తి లక్ష్మీనరసింహం రచించిన గయపాఖ్యానంలో ఒక పద్య పాదం..

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కాశిరెడ్డి ఆదిరెడ్డి ప్రత్యేక కథనం ..

యుద్ధ రంగంలో కృష్ణార్జునులు ఒకరినొకరు దెప్పిపొడుచుకున్న సందర్భంలోది ఆ పద్యం..

### పార్ట్ - 1.. టిఆర్ఎస్ మొదటి 5 సం.ల పాలన

గత 10 సం.ల కాలంగా ఏకచత్రాధిపత్యంగా, ఎదురులేకుండా పరిపాలించిన చంద్రశేఖరుడు ప్రతిపక్షాలే లేకుండా అందరినీ “కారుషెడ్డు” లోకి లాగాడు. 2014 లో అధికారంలోకి రాగానే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు గాలం వేశాడు. కరడు గట్టిన పార్టీలలో ఉన్న హేమాహేమీలు సైతం నయాన్నో, భయన్నో అధికార పార్టీలోకి క్యూ కట్టేలా చేశారు. ఉద్యమ కారులను పక్కకు నెట్టి, ఫక్తు రాజకీయ పార్టీగా మార్చేశాడు. కొందరికి మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పోలింగ్

### తొలిదశ ఎన్నికల్లో 102 నియోజకవర్గాలు

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో ఉండనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే తొలి దశ మిగతా 2లో..

## ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు

### భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా - 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు- 85 ఏళ్లు పైబడిన ఓటర్లు ఇంటివద్దనే ఓటేసే ఛాన్స్

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** ఈసారి ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చూస్తామని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ఈ క్రమంలో మూడేళ్లకు పైగా ఒకే చోట ఉన్న మిగతా 2లో..

## ఎపిలో మే13న ఒకేదశలో ఎన్నికలు

### పార్లమెంట్‌తో పాటు, అసెంబ్లీ పోలింగ్
### ఎప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. మిగతా 2లో..

## తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

### మే 13న పార్లమెంట్‌తో పాటు కంటోన్‌మెంట్ ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని మిగతా 2లో..

# పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్

- ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది
- మరోమారు గెలుపు బిజెపిదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ


3లో..

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు కస్టడీ

### వారం రోజుల ఇడి కస్టడీకి అనుమతి - పదిరోజుల కస్టడీ కోరిన ఇడి అధికారులు

## రౌస్ అవెన్యూ కోర్టు ముందుకు కవిత

- ఇడి కార్యాలయంలోనే వైద్య పరీక్షలు
- లిక్కర్ కేసు ఓ కట్టుకథ అన్న కవిత
- న్యాయపరంగా పోరాడుతామని వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి ఎదుట ఈడీ అధికారులు హాజరుపరిచారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న అధికారులు.. రాత్రి సమయంలో ఢిల్లీ తరలించారు. రాత్రంతా ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కవితను.. శనివారం ఉదయం 11 గంటల సమయంలో.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో.. జస్టిస్ ఎంకే నాగ్ పాల్ బెంచ్ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా పోలీసులు కోర్టు ప్రాంగణంలో భారీ బందోబస్తును మిగతా 2లో..



**న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రజా మంటలు):** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. మిగతా 2లో..




## ఇడి సమన్లపై కోర్టుకు కేజ్రీవాల్

### బెయిల్ మంజూరు చేసిన రౌస్ అవెన్యూకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రజా మంటలు):** ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజీవ్రాల్ కు బెయిల్ మంజూరు అయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్ల కేసులో ముఖ్యమంత్రి కేజీవ్రాల్ శనివారం దేశ రాజధానిలోని కోర్టుకు హాజరయ్యారు. నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తు, రూ. 15 వేల బాండ్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి కేజీవ్రాల్ కోర్టుకు హాజరుకావడం ఇదే తొలిసారి. చివరి విచారణలో, అతను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణలో పాల్గొనాలని తమ సమన్లను ధిక్కరించినందుకు కేజీవ్రాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండు ఫిర్యాదులు దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ శనివారం కోర్టు ముందు హాజరయ్యారు. మిగతా 2లో..

## ప్రజా నాడి




## తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

- బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్
- కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
- వెనువెంటనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ

**హైదరాబాద్, మార్చి 16 (ప్రజా మంటలు):** తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో మిగతా 2లో..



## రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

- వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
- ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేసాం
- ప్రజలిచ్చిన తీర్పుతో ముందకు సాగుతున్నాం
- తమది ప్రజాప్రభుత్వం అని నిరూపించాం
- తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే
- కవిత అరెస్ట్ అంతా మోడీ, కెసిఆర్ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
- వందరోజుల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 16 (ప్రజా మంటలు):** 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ డ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస-బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బీఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించే అవకాశముంది. బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్ద షాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

# దేశంలో మోగిన ఎన్నికల నగారా

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ దయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహారణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల పక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎంలు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు కస్టడీ

### వారం రోజుల ఇడి కస్టడీకి అనుమతి

### పదిరోజుల కస్టడీ కోరిన ఇడి అధికారులు

ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరిం చారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిళ్ళై ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని.... రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. అప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీపేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే.. వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా.. శుక్రవారం నాడు కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం.. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును వెలువరించింది. ఇదిలా ఉంటే.. తనపై చర్యలు తీసుకో వద్దన్న కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం నాడు విచారణకు రానుంది. దీంతో అత్యున్నత న్యాయస్థానంలో ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు.. ఇప్పటికే పలుమార్లు కవితను విచారించిన ఈడీ అధికారులు.. ఈ కస్టడీలో ఏమేం అడగబోతున్నారు..? ఎలాంటి సమాచారం రాబడుతారు..? అని బీఆర్ఎస్‌లో ఒకింత టెన్షన్ మొదలైంది. కస్టడీ తర్వాత ఏం జరగ బోతోంది..? అంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కవిత సోదరుడు కేటీఆర్ ఢిల్లీలోనే ఉన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి.. దీనిపై ఎలా ముందుకెళ్లాలని సమాలోచనలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# రౌస్ అవెన్యూ కోర్టు ముందుకు కవిత

### ఇడి కార్యాలయంలోనే వైద్య పరీక్షలు - లిక్కర్ కేసు ఓ కట్టుకథ అన్న కవిత

### న్యాయపరంగా పోరాడుతామని వెల్లడి

ఏర్పాటు చేశారు. లిక్కర్ కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితకు ఉదయం ఈడీ కార్యాలయంలో వైద్య పరీక్షలు చేశారు. శుక్రవాం మధ్యాహ్నం హైదరాబాద్ లోని కవిత నివాసంలో మొదట ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. కవిత నివాసానికి చేరకుని కొంతసేపు సోదాలు చేసి ఆమెను విచారించింది. అనంతరం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆమెను అరెస్టు చేశారు. భారీ భద్రత నడుమ కవితను ఢీల్లీలోని ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. అయితే తనపై తప్పుడు కేసు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈడీ తనను చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిందని చెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. లిక్కరు కేసు ఒక కట్టుకథ అన్నారు. భారీ భద్రత నమడుమ ఈడీ అధికారులు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆమె మీడియాతో అన్నారు.మరోవైపు కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు వినిపించనుండగా.. ఈడీ తరపున స్పెషల్ పీపీ ఎస్కే మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించనున్నారు. ఇక కవితకు మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కోర్టుకు వచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ శుక్రవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రంతా ఈడీ కార్యాలయంలోనే ఉన్న ఆమెకు శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల బృందం ఈడీ కార్యాలయానికి చేరుకుని కవితకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అక్కడి నుంచి వైద్యుల బృందం వెళ్లిపోయింది. తర్వాత కవితను ఈడీ అధికారులు రౌస్ ఎవెన్యూ కోర్టుకు తరలించారు. కవితను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరనున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ ద్వారా బినామీ పేర్లతో అక్రమార్జన చేశారని ఆమెపై అభియోగాలు. అయితే, ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించి అరెస్ట్ చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అటు, ఈడీ కార్యాలయం, రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రాంగణంలో కేంద్ర బలగాలు, పోలీసులు భారీగా మోహరించారు. ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ శ్రేణులు సైతం భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఆందోళనకర వాతావరణం నెలకొంది.

# "నీవు నేర్పిన విద్యయే కదా నీరజాక్ష"

కీలక మంత్రి పదవులు, మరికొందరికి వివిధ హోదాల్లో పదవులు కట్టబెట్టి అందలం ఎక్కించాడు.

పార్ట్ - 1 ఒక రకంగా సవ్యంగానే సాగినప్పటికీ, ప్రత్యర్థులను కోలుకోకుండా దెబ్బతీయడంతో వారేం చేయలేక పోయారు. ఆ సమయంలో ప్రత్యర్థి పార్టీల అధ్యక్షులు బలహీనంగా ఉండడం బాగా అధికార పార్టీకి కలిసివచ్చింది. "బాస్ కి భయపడ వాళ్ళే తప్ప బాస్ కి భాద్యతలు గుర్తుచేసే ధైర్యం ఎవరు చేయలేదు" (ఒకరిద్దరూ ధైర్యం చేసి గుర్తు చేద్దామని ప్రయత్నం చేసిన వారికి అపాయింట్మెంట్ దొరకదు). వాస్తవానికి సీఎంగా కేసీఆర్ ఆ సమయంలో చేసిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఉన్నాయి.

### పార్ట్ - 2 బిఆర్ఎస్ చివరి 5 సం.ల పాలన

..2019 లో రెండవసారి తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి రావడంతోనే అసలు కథ ప్రారంభమైనది. మంత్రివర్గ విస్తరణలో హరీష్ రావు, ఈటల రాజేందర్ లకు శాఖలు కేటాయించక పోవడంతో పలు అనుమానాలకు తావు ఇచ్చాయి. సర్దుబాటు చర్యలో భాగంగా శాఖలు మార్చడంతో విషయం సద్దుమణిగింది. ఎప్పుడైతే ప్రాంతీయ పార్టీగా ఉన్న టీఆర్ఎస్ ను, బిఆర్ఎస్ గా మార్చి జాతీయ రాజకీయాల వైపు మొగ్గు చూపాడో అప్పుడే పార్టీ పతనం ప్రారంభమైనదని అనుకోవచ్చు.

### ప్రజా వ్యతిరేకతను పసిగట్టడంలో విఫలం

ఏకచత్రాధిపత్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో ప్రత్యర్థి పార్టీలు వెలవెల పోతున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ లోకి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రావడం, పీసీసీ అధ్యక్షులుగా నియామకం కావడం, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఎంపిక కావడంతో ఆ పార్టీలు కొంత బలం పుంజుకున్న మాట వాస్తవం. కారణాలు ఏవైనా, నిజానిజాలు ఎలా ఉన్నా, ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని, పేపర్ లీకేజీ లో బండి సంజయ్ ను లాగడం జరిగింది. రేవంత్ ను అసెంబ్లీకి రాకుండా చేయడం లాంటి సంఘటనలు, ప్రొఫెసర్ కోదండరాంను నిర్బంధంలోకి తీసుకోవడం, ధర్నా చౌక్ లో తొలగించడం, పేపర్ లీకేజీలు, కాంపిటీషన్ పరీక్షలు రద్దు చేయడం, వాయిదాలు వేయడం ఇలా ఇంకా ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు తావు ఏర్పడింది. (ఇలా చెప్పుకుంటూ పోతే పేపర్ పేజీలు సరిపోవు).

ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీల అధ్యక్షులు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టడంలో కొంతమేరకు సఫలీకృతులయ్యారు.

### ఈటెల రాజేందర్ ఎపిసోడ్

ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఈటల రాజేందర్ ను పార్టీ నుండి బహిష్కరించడం ఒక ఎత్తు. ఈటల రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యమైనది. ఉప ఎన్నికల్లో ఈటెల రాజేందర్ ను ఓడించడానికి ఎన్నో ఎత్తులు, పైఎత్తులు "దళిత బంధు" స్కీంతో తెరపైకి రావడం, ఒక హుజురాబాద్ నియోజకవర్గంలోనే కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావడం, ఇంత చేసిన చివరికి అధికార పార్టీ ఓడిపోవడంతో పార్టీ పరువు పోయింది.

### పార్ట్..3 సీన్ రివర్స్ అయి సీఎంగా రేవంత్ రెడ్డి

అనూహ్యంగా 2023 సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, సీఎం గారు రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం చక చకా జరిగిపోయాయి. అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి మేము గేట్లు తెరిస్తే బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని హెచ్చరించారు.

### కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో బిఆర్ఎస్ నాయకుల చేరికలు

ఇప్పటికే బిఆర్ఎస్ కేడర్ వారికి అవకాశం ఉన్న పార్టీలోకి చేరికలు మొదలుపెట్టాయి. నిన్నటికి నిన్న తెలంగాణ తల్లి విగ్రహాల రూపశిల్పి, ప్రశ్నించలేని పసునూరి సైతం పార్టీ మారడం వెనుక మతలబు ఏమిటో ? ఇప్పటికే మంత్రి సీతక్క గేట్లు తెరిచామని అలా ప్రకటించగానే ఇలా బిఆర్ఎస్ నేతలు వరుసలు కట్టడం దేనికి సంకేతమో ? ఏది ఏమైనా రాజకీయాలలో అన్ని సాధ్యమే అనే విషయం స్పష్టమవుతుంది. మాజీ మంత్రి పాల మల్లన్న సైతం పైకోటి చెబుతూ, ప్రయత్నాలు ఐతే చేస్తున్నడు.

### ఇంతలో కవితక్క కల్లోలం

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో స్వయానా మాజీ సీఎం కెసిఆర్ కూతురు మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కావడంతో ఊహించిన విధంగా పార్టీ పరిస్థితి ఆగమ్య గోచరముగా తయారైంది.

### కొసమెరుపు

నీవు నేర్పిన విద్యయే..... తాను అధికారంలోకి వచ్చాక ఏదైతే చేశాడో ఇప్పుడు అదే ప్రతిపక్షాలు కాంగ్రెస్, బీజేపీలు బిఆర్ఎస్ ను ఖాళీ చేస్తూ, అల్లకల్లోలం చేస్తున్నాయి. ఇంకా ఎంతమంది వెళతారో కాలమే నిర్ణయించాలి.

# ఇడి సమన్లపై కోర్టుకు కేజ్రీవాల్

,ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. రూ.15000 బాండ్, రూ.లక్ష పూచీకత్తుతో న్యాయస్థానం దీన్ని మంజూరు చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు.మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌కు ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. వాటిని ఆయన తిరస్కరించారు. ఈ క్రమంలోనే గత నెల ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పుడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 17న కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆ సమయంలో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వర్చువల్‌గా హాజరైన సీఎం.. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది.ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈడీ ఆయనకు మరిన్ని సమన్లు జారీ చేసింది. చివరిసారిగా మార్చి 4న విచారణకు రావాలని పిలవగా.. సీఎం గైర్హాజరయ్యారు. అయితే, విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈడీకి సమాధానం పంపారు. మార్చి 12 తర్వాత వర్చువల్‌గా హాజరవుతానని షరతు విధించారు. దీంతో ఈడీ మరోసారి కోర్టును ఆశ్రయించగా.. మార్చి 16వ తేదీన తప్పనిసరిగా తమ ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దానిలో భాగంగానే ఈ రోజు ఆయన న్యాయస్థానానికి వచ్చారు. కేజ్రీవాల్‌పై మోపిన అభియోగాలు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈడీ చేసిన రెండు ఫిర్యాదుల్లో ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. అనంతరం న్యాయమూర్తి అనుమతితో సీఎం కోర్టు నుంచి వెళ్లిపోయారు.

## 1 శాతం ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ పెంపు

న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):




సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం దేశీయ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఉద్యోగులకు భారీ శుభవార్త చెప్పింది.ఉద్యోగుల 17 శాతం వేతన సవరణ పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ బీమా రంగ సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. %బూ×జ% ఉద్యోగుల 17 శాతం వేతన పెంపు ప్రతిపాదనను అమలు చేయడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల ఉద్యోగుల జీతాలు పెంచిన కొద్ది రోజులుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. 2022 ఆగష్టు 1వ తేదీ నుంచి ఈ వేతన పెంపు అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా %బూ×జ%లో పనిచేస్తున్న 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. దీంతో పాటుగా మరికొన్నింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర లభించింది. 2010 ఏప్రిల్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన దాదాపు 24,000 మంది ఎల్ఐసీ ఉద్యోగుల నేషనల్ పెన్షన్ సిస్టమ్ కంట్రిబ్యూషన్‌ను చందాను 10 నుంచి 14 శాతానికి పెంచేందుకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు ప్రకటించింది. దీంతో పాటుగా పెన్షనర్లకు వన్ టైమ్ ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకూ కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో దాదాపు 30,000 మంది పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కుటుంబ పెన్షన్లను పెంచింది. ఇప్పటికే కేంద్రం 21,000 కంటే ఎక్కువ కుటుంబాలకు సహాయం చేసింది.గత కొన్నేళ్లుగా బ్యాంక్ ఉద్యోగులు కోరుతున్న జీతాలు పెంపు, వారానికి 5 రోజుల పని దినాల డిమాండ్ లను కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ డిమాండ్లకు సంబంధించి భారతీయ బ్యాంకుల సమాఖ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో బ్యాంకు ఉద్యోగుల వార్షిక వేతనం 17 శాతం పెరగనుంది. దీంతో పాటుగా ఇక మీదట వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయనున్నారు. 2022 నవంబర్ నుంచి జీతాల పెంపు అమల్లోకి రానుంది. వేతనాల పెంపుతో ప్రతి ఏడాది అదనంగా రూ. 8284 కోట్ల భారం పడనుంది. ఈ జీతాల పెంపు కారణంగా 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.

## లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.15 తగ్గింపు

న్యూఢిల్లీ,మార్చి16 (ప్రజా మంటలు):



కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించింది. లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం రూ.15 తగ్గించింది. లక్షద్వీప్‌లోని ఆండ్రోట్, కల్పేని దీవుల్లో లీటరుకు రూ.15.3, కవరత్తి, మినికాయ్‌లో లీటరుకు రూ.5.2 తగ్గింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. దేశంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాక ముందే.. ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం శుక్రవారం (మార్చి 15) పెట్రోల్, డీజిల్ ధరలను రెండు రూపాయలు తగ్గించిన సంగతి తెలిసిందే. కేంద్ర పాలిత ప్రాంతంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ప్రకటించారు. లక్షద్వీప్ ప్రజలకు శుభవార్త అని ఆయన అన్నారు. ఆండ్రోట్, కల్పేని దీవుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 15.3, కవరత్తి, మినీకాయ్‌లో లీటరుకు రూ. 5.2 చొప్పున తగ్గాయి. ఆయన మాట్లాడుతూ.. 'ఇంతకుముందు నాయకులు కుటుంబ సమేతంగా సెలవుల కోసం ఇక్కడికి వచ్చి వెళ్లిపోయేవారు. లక్షద్వీప్ ప్రజలను తన కుటుంబంగా భావించిన తొలి నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ఒకరోజు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.2 తగ్గాయి. దాదాపు రెండేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర రూ.96.72తో పోలిస్తే ఇప్పుడు రూ.94.72 కాగా, డీజిల్ ధర రూ.89.62కి బదులుగా రూ.87.62గా ఉందని ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్ల ధర నోటిఫికేషన్ తెలిపింది.

# దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పోలింగ్

ఎన్నికలు జూన్ 7న జరిగే ఏడో దశ పోలింగ్‌తో ముగుస్తుంది. ఏఏ విడతలో ఎన్ని నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుందో కూడా ప్రకటించింది.

ఈసీసీ ప్రకటించిన ప్రకారం, ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల్లో 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. రెండో విడత ఏప్రిల్ 26న 89 నియోజవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. మూడో విడత మే 7న 94 నియోజకవర్గాల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగో విడత మే 13న 96 నియోజకవర్గాల్లో , మే 20న ఐదవ విడత 49 నియోజకవర్గాల్లో, మే 25న ఆరో విడత 57 నియోజకవర్గాల్లో, జూన్ 1న ఏడో విడత 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.

# ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు

పోస్టులను మార్చాలని జిల్లా మెజిస్ట్రేట్‌కు కఠిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా కూడా ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. గత కొన్ని ఎన్నికల్లో కోర్టు కేసులు తగ్గుముఖం పట్టాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. తప్పుడు వార్తలపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాదు గత ఎన్నికల్లో రూ.3400 కోట్ల నగదు స్వాధీనం చేస్తున్నామని, ఇది 837 శాతం ఎక్కువ అని చెప్పారు. ఈ నేపథ్యంలో 1.5 కోట్ల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు 4 లక్షల వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అయితే ఈసారి ఎన్నికల కోసం 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో 55 లక్షలకు పైగా ఈవీఎంలను ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 2 లక్షలకు పైగా ఉన్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ చెప్పారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లి ఓటు వేపిస్తామని చెప్పారు. ఈసారి దేశంలోనే తొలిసారిగా 85 ఏళ్లు పైబడిన ఓటర్లు, 40శాతం కంటే ఎక్కువ ఉన్నట్లు చెప్పారు. అయితే ఈ ఓటర్లకు ఫారమ్‌లు పంపి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేసింది. ఇకపోతే తమతమ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తున్నారు? ఆ అభ్యర్థి చరిత్ర ఏంటి? క్రిమినల్ రికార్డ్ కలిగి ఉన్నాడా? అనే వివరాలను తెలుసుకోవడానికి 'నో యువర్ క్యాండిడేట్ అనే అప్లికేషన్ ఓటర్ల కోసం అందుబాటులోకి ఉందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఆ అభ్యర్థుల ఆస్తుల దగ్గర నుంచి కేసుల వివరాల దాకా.. ప్రతి విషయం అందులో ఉంటాయని తెలిపారు. ఒకవేళ ఓ అభ్యర్థి క్రిమినల్ రికార్డ్ కలిగి ఉంటే.. ఆ వివరాలను అతను తప్పకుండా న్యూస్ పేపర్లు, టీవీలకు మూడుసార్లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగే.. క్రిమినల్ రికార్డ్ కలిగిన అభ్యర్థిని ఏ ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీకి రంగంలోకి దింపాలన్న వివరణ రాజకీయ పార్టీలు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. అంతేకాదు.. అవినీతి అక్రమాలను అరికట్టేందుకు తాము ఓటర్ల సహకారంతో సాంకేతికతను వినియోగించుకోవాలని అనుకుంటున్నామని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఓటర్లకు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే.. 'సీ-విజిల్' యాప్‌ని ఉపయోగించాలని కోరారు. డబ్బులు పంచుతున్నా, ఉచితాలు సరఫరా చేస్తున్నా, నియమాలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. వెంటనే ఒక ఫోటో తీసి, యాప్‌లో తమకు ఫిర్యాదు అందజేయాలని అన్నారు. అప్పుడు మొబైల్ లొకేషన్ ఆధారంగా.. ఆ ప్రాంతానికి తమ బృందాన్ని 100 నిమిషాల్లోపే పంపిస్తామని.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎపిలో మే13న ఒకేదశలో ఎన్నికలు

కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏపీలో మే 13 న ఎన్నికల పోలింగ్ జరగనుండగా జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. 26 ఏప్రిల్ న నామినేషన్ల స్క్రూటినీ జరగనుంది. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సైతం తేదీలు ఖరారయ్యాయి. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో వెంటనే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుంది. రాజకీయ పార్టీలు, నేతలు ఎలక్షన్ కోడ్ ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది కాగా.. ఆంధ్రప్రదేశ్ లో గత అసెంబ్లీ ఎన్నికలు 2019లో జరిగాయి. వైసీపీ ఘన విజయం సాధించగా టీడీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ ఐదేళ్లు పదవిలో ఉన్నారు. దీంతో మరోసారి ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారం చేపట్టేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తుండగా.. టీడీపీ జనసేన బీజేపీలతో కూడిన కూటమి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఫలితంగా ఈ ఏడాది జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు వాడీ వేడీగా సాగనున్నాయి.

# తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహారణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది.లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో తెలంగాణ నుంచి ఒక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమిషన్ వివరించింది.

# పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్

**నాగర్‌కర్నూల్, మార్చి16 (ప్రజా మంటలు):**
కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్







పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్దాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది కానీ, ఈ ప్రజల పరిస్థితులు బాగుపడ్డాయా అని అడిగారు. మోదీకి పూర్తి మెజారిటీ ఇచ్చి సేవ చేసే అవకాశం ఇచ్చినప్పుడే దేశంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ మెజారిటీ సీట్లు గెలిస్తే కాంగ్రెస్ కు వణుకువస్తుందని విమర్శించారు. రెండు పార్టీలు తెలంగాణను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ 2జీ స్కాం చేస్తే పాల్పడితే బీఆర్ఎస్ ఇరిగేషన్, భూ దందాలు చేసిందన్నారు. తెలంగాణలోను కమలం వికసించాలని మోదీ కోరారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డికె అరుణ, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా–భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచు కుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను



అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళు న్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

# ధర్మపురి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

రామ కిష్టయ్య సంగన భట్ల
**944059549**



దక్షిణ కాశీగా, నవ నారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైనదిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా గోదావరి తీరాన వెలసియున్న తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో 20-03-2024 నుండి 01-04-2024 వరకు 13 రోజుల పాటు జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ శ్రీ వెంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , కలెక్టర్ యాస్మిన్ భాషా, ఆదేశములు, సూచనలను పాటిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అసౌకర్యం కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, అభివృద్ధి కమిటీ బాధ్యులు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది పర్యవేక్షణలో బ్రహ్మోత్సవముల సందర్భముగా దేవాలయము లోపల వెలుపల, అన్ని వసతి అవసరమైన చోట్ల రంగులు/సున్నాలు వేయించడం జరుగుచున్నది. భక్తుల సౌకర్యార్థం దేవాలయము లోపల వెలుపల ప్రత్యేక క్యూలైన్స్, కౌంటర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో దేవాలయం లోపల ఆవరణలో నీడ కోసం రేకుల షెడ్లు, కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం దేవాలయము లోపల, వెలుపల, గోదావరి నది తీరములో తడుకలతో చలువ పందిర్లు, స్త్రీలు బట్టలు మార్చు కోవడానికి వీలుగా ప్రస్తుతము గల శాశ్వత డ్రెస్ చెంజింగ్ రూమ్స్ తో పాటు ఆధనముగా తడుకలతో డ్రెస్సింగ్ రూములు కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. బ్రహ్మోత్సవాలు విస్తృత ప్రచారం నిమిత్తం పూర్వపు ఉమ్మడి జిల్లాలు అయిన కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పాటు మహారాష్ట్రలోని నాం దేడ్ జిల్లాలకు వాల్ పోస్టర్లు, కరపత్రములు మరియు ప్రధాన రహదారులలో జాతర ఫ్లెక్సిలు, దేవాలయ మునకు, గోదావరి నదికి సూచించే సైన్ బోర్డులను, ఫ్లెక్సి బ్యానర్లు ఏర్పాటు చేసి భక్తులకు తెలియ పర్చుటకు చర్యలు గైకొనబడు తున్నవి. గత సంవత్సరము కంటే రెండు రాజగోపురములకు, దేవాలయ ములకు, ఆర్చిలకు అదనముగా విద్యుత్ దీపాలం కరణ, లైటింగ్ బోర్డులు, లైటింగ్ వేయించడానికి చర్యలు తీసు కుంటున్నారు. గతములో కంటే ఈ సంవత్సరము అదన ముగా పూల అలంకరణ, ప్రధాన దేవాలయములతో పాటు అనుబం ద ఆలయములకు అలంకరణ, కళ్యాణోత్సవ వేదిక ప్రత్యేక అలంకరణ, బ్రహ్మ పుష్కరిణి, ఇతర అవసర మైన ప్రదేశములలో అలంకరణ చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి.

భక్తుల సౌకర్యార్థం దేవస్థానము పక్షాన, స్వచ్ఛంద సంస్థలు మరియు దాతల సహకారంతో దేవాలయం – లోపల, వెలుపల, గోదావరినది తీరములో, ఇతర చోట్ల మంచి నీటి చలివేంద్రముల ఏర్పాటు చేయుటతో పాటు శ్రీస్వామి వారి దర్శనార్థం వచ్చు భక్తులకు కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ మరియు విజయ డైరీ వారి సహకారంతో చల్లటి మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు వితరణ చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి. బ్రహ్మోత్స వముల సందర్భముగా క్షేత్రానికి విచ్చేయు భక్తులకు స్థానిక ప్రజాప్రతి నిధులు, ఆర్యవైశ్య, వర్తక సంఘం, రైస్మిల్లర్స్, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తుల సహకారంలో ఉచిత అన్నదానం చేయడానికి చర్యలు గైకొన బడుచున్నవి. భక్తుల సౌకర్యార్థం ఈ సంవత్సరం లక్ష లడ్డు ప్రసాదం అధికంగా పులిహోర ప్రసారం తయారు చేయించి భక్తులకు విక్రయిం చడానికి వీలు కల్పిస్తున్నారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ద్వారా స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గార్లతో జాతర ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యము వాటిల్ల కుండా తక్షణ చర్యలు గైకొనుటకు సమన్వయంతో జాతరను నిర్వి ఘ్నముగా జరుపుకొనుటకు చర్యలు గైకొనబడుతున్నవి.










**13 మందితో కూడిన ఉత్సవ కమిటీ...**

**ఉత్సవ కమిటీ చైర్మన్ గా జక్కు రవీందర్...**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మార్చి 20 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు 13 రోజులపాటు నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ శ్రీ వేంకటేశ్వరస్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీని నియమించింది. ధర్మపురి శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ ఫలితంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా 13 మందితో కూడిన ఉత్సవ కమిటీ నియామకం జరిగింది. రాష్ట్ర దేవదాయ శాఖ ఉత్తర్వుల సంఖ్య జీ 2/3814/2024 తేదీ 15.03.2024 ద్వారా దేవాదాయ కమిషనర్ ద్వారా నియమిత కమిటీలో సీనియర్ నాయకులు జిల్లా ఆర్యవైశ్య నేత జక్కు రవీందర్, ముత్తినేని మల్లేశం, బాదినేని సత్యనారాయణ, రామదేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఏదులాపురం మహేందర్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్, పసునూరి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లశెట్టి సుజాత, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్ లతో కూడిన 13 మంది సభ్యులు ఉన్నారు. మార్చి 19వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల కోసం సహకరించడానికి నియమించబడిన ఈ కమిటీ సమావేశమై ఆనవాయితీ ప్రకారం లాంచన ప్రాయంగా తమ నాయకుడిని ఎన్నుకోవాల్సి ఉంది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు సీనియర్ నేత సీనియర్ నాయకుడు ఆర్యవైశ్య నేత జక్కు రవీందర్ ను సమావేశం ద్వారా ఉత్సవ కమిటీ చైర్మన్ గా సభ్యులు ఎన్నుకోనున్నారు.



## నా ఆరోగ్యం బాగానే ఉంది పుకార్లను నమ్మొద్దన్న బిగ్ బి

**ముంబై,మార్చి16 (ప్రజా మంటలు):**
తన ఆరోగ్యంపై వస్తోన్న వార్తలన్నీ ఫేక్ అని బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ స్పష్టం చేశారు. ఆయన అస్వస్థతకు గురైనట్లు శుక్రవారం సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరారని.. యాంజియోప్లాస్టీ చేశారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో బిగ్‌బీ అభిమానులు కంగారు పడ్డారు. తాజాగా ఆయన ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌కు హాజరయ్యారు. అక్కడి మీడియా ప్రతినిధులు 'అమితాబ్ మీ ఆరోగ్యం ఎలా ఉంది' అని అడగ్గా.. 'బాగున్నాను.. నా అనారోగ్యంపై వస్తోన్న వార్తలన్నీ ఫేక్' అని సమాధానం ఇచ్చారు. దీంతో ఫ్యాన్స్ ఊపిరిపీల్చుకున్నారు. అమితాబ్ ఐఎస్‌పీఎల్ ÷నైల్స్‌లో హుషారుగా పాల్గొని సందడి చేశారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌తో కలిసి మ్యాచ్‌ను వీక్షించారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. అలా మిస్సై.. 'కల్కి 2898ఏడీ'తో సిద్ధమై: దీపికా టాలీవుడ్ ఎంట్రీ సంగతులివీ.. అమితాబ్ ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినిమాల్లోనూ నటిస్తున్నారు. ప్రభాస్ – నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతోన్న 'కల్కి 2898 ఏడీ'లో కీలకపాత్రలో కనిపించనున్నారు. మే9న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. టి.జి. జ్ఞానవేల్ దర్శకత్వంలో రజనీకాంత్ నటిస్తోన్న 'తలైవా 170' లోనూ ఓ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు.

## ఢిల్లీ మద్యం కేసుతో తెలంగాణకు ఏం సంబంధం?

### ఇక్కడ ఆందోళనలు ఎందుకు చేస్తారు: కోమటిరెడ్డి

**హైదరాబాద్,మార్చి16 (ప్రజా మంటలు):**
దిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. ఇలా చేయడం ప్రజలను అవమానించడమే అన్నారు. ఓ అవినీతి కేసులో చర్యలు తీసుకుంటే ధర్నాలు చేసి ఏం సందేహం ఇవ్వబోతున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే.. నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసనలు ఎందుకన్నారు. కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు? దిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్త లను రోడ్లపైకి తీసుకుని రావద్దని కోమటిరెడ్డి మండిపడ్డారు. ఆనాడు కెటిఆర్ హైదరాబాద్‌లో ధర్నాలను నిరసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.

## వందరోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగాం

### ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు న్యాయం: పొంగులేటి

**ఖమ్మం,మార్చి16 (ప్రజా మంటలు):**
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందని, మళ్లీ కాంగ్రెస్‌దే విజయమని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచిలో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వేసవికాలంలోనే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని.. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. డ్రామా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం... మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. మీ అందరి దీవెనలు ఈ ప్రభుత్వనికి ఉండాలని... ఎన్ని కుయుక్తులు పన్నినా మీ కోరికలు నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కవిత భర్తతో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి16 (ప్రజా మంటలు):**
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మరో అడుగు ముందుకేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు తాజాగా నోటీసులు జారీ చేసింది. కవిత భర్తతో సహా కవిత వ్యక్తిగత సిబ్బంది అయిన మరో ముగ్గురికి కూడా ఈడీ అధికారులు నోటీసులు అందించారు. ఇప్పటికే వీరి నలుగురు ఫోన్లు సీజ్ చేశారు. శుక్రవారం కవిత ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. కవిత భర్త అనిల్ వ్యాపార లావాదేవీలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు తాజాగా నోటీసులు జారీ చేసింది. కవితకు కోర్టు 7 రోజుల పాటు ఈడీ కస్టడీ ఇవ్వడంతో తదుపరి చర్యలకు బీఆర్ఎస్ పూనుకుంది. స్వయంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ రంగంలో దిగి.. ఢిల్లీలో అడ్వాకేట్స్ టీంను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. న్యాయవాది సోమా భరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక లీగల్ సెల్ కవిత కేసు విషయంలో పని చేయనున్నారు. మరోవైపు ఈ కేసు కొలిక్కివచ్చే వరకూ కవిత కుటుంబసభ్యులు కొందరు ఢిల్లీలోనే మకాం వేయనున్నారట. ఇప్పటికే కొందరు మాజీ మంత్రులు ఢిల్లీకి షిఫ్ట్ కాగా.. ఎప్పటికప్పుడు ఢిల్లీ అప్‌డేట్స్‌ను ఆరా తెస్తున్నారు కేసీఆర్.



# విపక్షాల ఐక్యత ఓ ఎండమావి !

పార్లమెంట్ ఎన్నికల నగరా మోగిన వేళ దేశంలో బిజెపికి ధీటుగా..ప్రజలకు భరోసా కల్పించేలా విపక్షాలు ముందుకు రావడంలో విఫలం అయ్యాయనే చెప్పాలి. ప్రధాన సమస్యలపై తమ వాగ్దానాలను విపక్షాలు చెప్పలేకపోతున్నాయి. దీంతో దేశంలో మోడీ మరింత బలోపేతం అవుతున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ స్వలాభం కోసం ఆయా రాష్ట్రాలకు పరిమితం అయ్యాయి. బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో గత పదేళ్లుగా కాంగ్రెస్ బోర్లా పడింది.

అందుకే దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయాం సృష్టించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం అవుతూ వస్తున్నాయి. కాంగ్రెస్‌తో కలసి వెళ్లాలని కొందరు..కాంగ్రెస్ లేకుండా వెళ్లాలని మరికొందరు వాదులాడుకు కుంటున్నాయి. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలన్నీ కూడా ఇండియా కూటమి ఏర్పాటు చేసినా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. రానున్న రోజుల్లో తామంతా కలసికట్టుగా సాగుతామని కాంగ్రెస్ భావిస్తున్నా ఢిల్లీ, పంజాబ్ బెంగాల్,యూపి లాంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలదే పట్టగా ఉంది. కాంగ్రెస్ సీట్ల సర్దుబాట్ల సమయంలోనే పిల్లిమొగ్గలు వేయాల్సిన దుస్థితి తెచ్చుకుంది. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలస ఇపోరాడేందుకు సిద్దంగా లేవు. బెంగాల్లో మమతా బెనర్జీ తీరే ఇందుకు నిదర్శనంగా చూడాలి. మోడీ పాలనకు సమాధి కట్టాలని కాంగ్రెస్ భావిస్తే తాను మాత్రం దేశ నిర్మాణంలో ముందుకు సాగుతున్నానని మోడీ ప్రజలకు చెబుతున్నారు. అయితే అందుకు తగ్గట్లుగా కాంగ్రెస్ కార్యాచరణ లేకుండా పోయింది. ప్రజలకు చేరువయ్యేలా విపక్షాలు ప్రయత్నాలు చేయడం లేదు. ఇకపోతే వరుసగా వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు మోదీని ఎదుర్కొనే విషయంలో వెనక్కి తగ్గాయనే భావించాలి. మునుపటి దూకుడును ప్రదర్శించడం లేదు. ఇడి,ఐటి దాడుల తరవాత ఒక్కో పార్టీ నైజమేమిటో..వాటి గుణగణాలేంటో తెలుస్తోంది. అన్ని పార్టీలు అవినీతి మరకలను అంటించుకున్నవే. ఏ ఒక్కటి కూడా బురదపడకుండా ఉన్న పార్టీ కాదని తేలిపోయింది. ఇదే ఇప్పుడు మోడీ బలంగా మారింది. అందుకే ఇడి కేసులపై ఎదురుదాడికి దిగుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవిత ఇడిపై ఎదురుదాడికి దిగడం..నన్ను బెదిరిస్తోంది అనడం.. ఆడవాళ్లను ఇంటికే వచ్చి విచారించాలని అనడం చూస్తుంటే..సుద్దపూస మాటలను ఎవరు కూడా నమ్మరని గుర్తించాలి. తప్పులు చేసిన వారు ఆడా మగా అయినా తప్పించుకోలేరు. తాజాగా కవిత అరెస్ట్ ద్వారా అయినా కేసుల నిగ్గు తేల్చాలి. గతంలో ఇందిరాగాంధీ, జయలలిత, శశికల లాంటి




వారంతా విచారణలకు హాజరయ్యారు. తప్పులకు శిక్షలు అనుభవించారు. ఇప్పుడు కవిత కూడా కడిగిన ముత్యంలా వస్తే ప్రజలు ఆదరిస్తారు. వరుసగా ఆయా పార్టీల నేతలపై వస్తున్న కేసులన్నీ ఆయా పార్టీల్లో నేతల అవినీతి వ్యవహారాలను బయటపెడుతున్నాయి. దీంతో మోడీ సహజంగానే ఇలాంటి కేసుల ఆధారంగా ప్రాంతీయ పార్టీలను దునుమాడుతున్నారు. వాటిని మట్టుపెట్టే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు తృణమూల్ ఎందుకనో కాంగ్రెస్‌తో దూరం పెంచుకుంటోంది. ఇప్పటికే కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసిన బిజెపి ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడంపై ఎప్పుడో దృష్టిసారించింది. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు ప్రజా ప్రయోజనాలను కాపాడుకోవడానికైనా కలిసికట్టుగా వస్తాయన్న పట్టుదల కానరావడం లేదు.

ఈ ఏడాది పార్లమెంటుతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరుగ నున్నాయి. బిజెపిని ఎదుర్కోవడానికి వాటికి సమిష్టి పోరాటం అవసరం.ఇటీవలి ఫలితాల నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు పాఠాలు నేర్చుకోవాలి. గత పది సంవత్సరాల్లో తరచూ వస్తోన్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం చిన్న విషయం కాదు. మళ్లీ మళ్లీ బిజెపికి ఓటు ఎందుకులే అన్న నిరాసక్తత జనంలో రాకుండా బిజెపి చూసుకుంటోంది. ఓటింగ్‌కు వెళ్లాలి, బిజెపిని గెలిపించాలి అన్న ఒక రకమైన భావనను బిజెపి బలంగా ప్రచారం చేస్తోంది. కేవలం సామాజిక సమీకరణాలే కాకుండా,క్షేత్రస్థాయి నుంచి పనిచేసే బలమైన సంస్థాగత శక్తిని బిజెపి పటిష్టం చేసుకుంటూ పోతోంది. గోరంత అభివృద్ధిని కొండంతగా.. గోరంత పనులను కొండంతగా భూతద్దంలో చూపే ప్రయత్నాలు నిరంతరం సాగుతున్నాయి. బిజెపితో తమకేమి ఒరిగిందిలే అని సామాన్య ప్రజలు భావించకుండా నిరంతరాయంగా వారిని బిజెపి మూడ్‌లోకి తీసుకుని వచ్చే యత్నాలు సోషల్ మీడియా ద్వారా చేస్తూనే ఉన్నారు. ఈ మంత్రం తెలిసినందు వల్ల వారిని లబ్దిదారులుగా గుర్తించి నిరంతరాయంగా బిజెపి నేతలు వారిపైనే దృష్టి కేంద్రీకరించారు. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమిటంటే బిజెపిలో ఎలాంటి లుకలుకలు లేవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, జాతీయ, రాష్ట్ర పార్టీలు కూడా కలిసికట్టుగా పనిచేసేలా చూసుకుంటున్నారు. అలాగే నరేంద్రమోడీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థించేలా వాతావరణం సృష్టిస్తున్నారు. వ్యతిరేకత రాకుండా మసిపూసి మారేడుగాయ చేస్తున్నారు. అందుకే రాజకీయ క్రీడలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మించిన వారు లేరని ఇటీవలి రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఎన్నికల వ్యూహంలో దిట్టలు. కనుక ప్రాంతీయ పార్టీలు ప్రజల మనసులు గెల్చుకుని కలసి కట్టుగా ముందుకు వెళతారన్న ఆశలు కానరావడం లేదు. తెలంగాణలో కూతురు కవిత ఇడి కేసులో ఇరుక్కోవడం ఇప్పుడు కెసిఆర్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీల కలయిక అన్నది ఎండమావి అని చెప్పక తప్పదు. అలాగే కాంగ్రెస్ కూడా పెద్దన్న తరహా పాత్ర పోషించడంలో విఫలం అవుతోంది. ఈ క్రమంలో మోడీని ఢీకొనే విషయంలో పలు పార్టీల్లో ఐక్యత కానరావడం లేదు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఐక్యతతో అధికారాన్ని సాధిస్తాయన్న భావన ప్రజల్లోనే కానరావడం లేదు.

## ఢిల్లీ ఎపి భవన్ విభజన పూర్తి

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ

### విభజనను అంగీకరించిన ఇరు రాష్ట్రాలు

న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రజామంటలు): దేశరాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పంచాయతీ వీడింది. ఏపీ భవన్ విభజనపై రెండు రాష్ట్రాలు అధికారికంగా అంగీకర ముద్రను వేశాయి. ఏపీ భవన్ విభజన పై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపడంతో లైన్ క్లియర్ అయ్యింది. దీంతో కేంద్ర హోం శాఖ అధికారంగా ఉత్తరువులు జారీ చేసింది. ఏపీ భవన్ లో తెలంగాణకు 8 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు శబరి బ్లాక్ 3 ఎకరాలు, పటౌడి హౌజ్ 5 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక ఏపీ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ కు మొత్తం 11 ఎకరాల 53 గుంటల భూమిని కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 5 ఎకరాల 78 గుంటల గోదావరి, స్వర్ణముఖి బ్లాక్ లు కేటాయించింది. నర్సింగ్ హాస్టల్ లో 3 ఎకరాల 35 గుంటలు, పటౌడి హౌజ్ లో 2 ఎకరాల 39 గుంటల భూమిని కేటాయించింది. ఈ మొత్తం ప్రతిపాధనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంగీకారం తెలిపాయి. ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన జరిగి దాదాపు పది సంవత్సరాల తర్వాత ఏపీ భవన్ విభజన అంశం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఏపీ భవన్‌ను విభజన చేస్తూ శనివారం కేంద్ర హోంశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ భవన్ విభజనపై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ అంగీకారం తెలిపింది. ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాల 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు.. ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇక తెలంగాణ త్వరలోనే కొత్త భవనాలను నిర్మించే అవకాశం ఉంది.

## నిజాం వ్యతిరేక పోరాట యోధుడు మందుముల

**మార్చి 17... మందుముల నరసింగరావు జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**



మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938-42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో



పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957-62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు.

మందుముల నరసింగరావు... టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు.

హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు.

భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు...రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957-62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం.

మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

## అరుణ్ గోయల్ రాజీనామా నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం

### ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రజామంటలు): లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటన కు కొన్ని రోజుల ముందు ఎన్నికల సంఘం నుంచి వైదొలగాలని మాజీ ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శనివారం తెలిపారు. శనివారం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించిన రాజీవ్ కుమార్.. "అరుణ్ గోయెల్ చాలా విశిష్టమైన సభ్యుడు అని, ఆయన వైదొలగడానికి వ్యక్తిగత కారణాలు ఉంటే గౌరవించాలి" అని అన్నారు. అరుణ్ గోయెల్ మార్చి 9న ఎన్నికల కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయల్ పదవీకాలం 2027లో ముగియనుంది. గోయల్ రాజీనామా తర్వాత, మార్చి 14న జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఎన్నికల కమిషనర్‌లుగా నియమితులయ్యారు. జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధు, 1988-బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (%ఖూూ%) అధికారులు. ఇద్దరూ వరుసగా కేరళ, ఉత్తరాఖండ్ కేడర్‌లకు చెందినవారు. శనివారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది.

## రచయితలకు, కవులకు ఆహ్వానం

కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన "నేటి కథ" శీర్షిక మళ్ళీ ప్రారంభిస్తున్నాం. అలాగే కవితలను కూడా వారంలో ఒక రోజు ప్రచురించనున్నాం. మీ రచనలను, సామాజిక స్పృహతో, నేటి తరానికి మన సంస్కృతి, వారసత్వాన్ని అందించే కథలకు, కవితలను ఆహ్వానిస్తున్నాం. మీ కాలానికి పదను పెట్టి, సమాజాన్ని తీర్చిదిద్దే రచనలను సృష్టించాలని, తార్కిక, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా, సామాజిక అంశాలను కథావస్తువుగా తీసుకొని రచనలు చేయాలని మా విజ్ఞప్తి. మీ రచనలను ఈ కింది ఈ మెయిల్ కు పంపండి. మీ రచనతో పాటు హామీని, మీ పూర్తి చిరునామాను, ఫోటో ను కూడా జతచేయడం మరవకండి. మీ రచనలను వర్డ్ డాక్యుమెంట్, పేజ్ మేకర్ 7.0 ఓపెన్ ఫైల్ గా మాత్రమే పంపండి. కథలను 400- 500 ల పదాలకు పరిమితం చేస్తే బాగుంటుంది.

ఇక మీదే ఆలస్యం ..

Email : mantalukathalu@gamil. Com

ఎడిటర్.

## ప్రణాళికా బద్ధంగా పయనించాలి !

తిరుమల,మార్చి16 (ప్రజామంటలు): దేనికైనా ప్రణాళిక అవసరం. అది లేకుంటే ఏ పనయినా సక్రమంగా ముందుకు సాగదు. భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం కూడా అంతు అవసరం. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనే ఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే




దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!



# టార్గెట్ కెసిఆర్ కుటుంబం

### విమర్శలకు పదును పెడుతున్న విపక్షం - బిఆర్ఎస్ పతనమే ఎన్నికల ఎజెండా

హైదరాబాద్, మార్చి 16 (ప్రజామంటలు): తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో ఇప్పుడు బిఆర్ఎస్‌ను అణచివేసే ప్రక్రియ మొదలయ్యింది. బిఆర్ఎస్‌ను అణచివేయడం బిజెపి, కాంగ్రెస్‌లకు అవసరం. గతంలో కెసిఆర్ అనుసరించిన విధానామే ఇది. ఇందులో కొత్తదనం ఏమిలేదు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, భ్రమలను కల్పించిన పాపానికి కెసిఆర్ అధికారం కోల్పోయారు. తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగిం చుకుని పదేళ్ల పాలనలో కెసిఆర్ దగా చేశారు. ఈ క్రమంలో కెసిఆర్ టార్గెట్‌గా విపక్షాలు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఏకమయ్యాయి. ఓటమి తరవాత కూడా ఆత్మపరిశీలన చేసకోవడంలో కెసిఆర్, ఆయన పార్టీ నేతలు విఫలం అయ్యారు. అందుకే ఇప్పుడు అంతా కెసిఆర్, ఆయన కుటుంబం లక్ష్యంగా విమర్శల దాడులకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో నేతలంతా కారు దిగుతున్నారు. ఒక్కొక్కరే అధికార పార్టీకి దగ్గరవుతున్నారు. తాజా రాజకీయాల్లో అధికారం ఎటువుంటే అటు బయలుదేరడం నేతలు అలవాటు చేసుకున్నారు. ఇకపోతే కవిత అరెస్ట్‌పై గగ్గోలు పెడుతున్న నేతలు గతంలో చేసిన పాపాలు గుర్తుకు తెచ్చుకోవాలి. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి బుక్ అయిన కవితను అరెస్ట్ చేస్తే కెటిఆర్ ఫ్రస్టేషన్ ఫీలవుతున్నారు. 10 ఏళ్ళు అధికారం అడ్డం పెట్టుకొని ఎంతమందిపై కేసులు పెట్టించారో గుర్తుకు తెచ్చుకోవాలి. నేటి సిఎం రేవంత్ రెడ్డిని కూతురు పెళల్ఇ కూడా చేయలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. జైలులో ఉండేలా చేశారు. అలాగే ఎంతమందిని అక్రమంగా జైల్లో పెట్టించారో గుర్తులేదా అన్న విమర్శలు ఇప్పుడు ప్రజల నుంచే వస్తున్నాయి. వాళ్ల భార్య పిల్లల ఉసురు తలగదా అని అంటున్నారు. నేరెళ్ల బాదితులని అడుగు, రాజా సింగ్ ని అడుగు, రైతులని అడుగు, తీన్ మార్ మల్లయ్యని అడుగు, మానేర్ నిర్వాసితులని అడుగు, మల్లన్న సాగర్ బాదితులని అర్థరాత్రి 300 మంది పోలీస్‌లతతో దాడికి దిగినప్పుడు గాయ పడ్డ వారిని అడుగు బాద అంటే ఏమిటో అని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అక్రమ కేసులు అంటే ఏమిటో చెబుతారు. కవితపై పెట్టిన కేసు తప్పుడు కేసు కాదు అని అందరికీతెలుసు. పదేళ్లలో ఉద్యమకారులను దూరం పెట్టారు. స్వీయ అస్థిత్వం, స్వపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమిస్తే.. దానిని హైజాక్ చేసిందెవరో ప్రజలకు తెలియనిది కాదు. ఇప్పుడీ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఉద్యమనేతగా ఉన్న కేసీఆర్ గౌరవంగా ఉండకుండా కేవలం రాజకీయాల కోసం నిర్ణయాలు తీసుకున్న కారణంగా ప్రజల్లో చులకన అయ్యారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పనిచేస్తున్న వారిని పక్కన పెట్టిన కెసిఆర్‌ను గద్దెదించాలని కాంగ్రెస్, బిజెపిలు చేసిన పోరాటాల కారణంగానే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అయినా ఆ పార్టీలో ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. కేవలం పరనిందతో కాలక్షేపం చేస్తున్నారు. అధికార పార్టీని దుమ్మెత్తి పోయడంలో హరీష్ రావు, కెటిఆర్, కెసిఆర్‌లు ముందున్నారు. ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపైనా, దొల్లతనంపైనా మాట్లాడడం లేదు. ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం ఉద్యమించి సాధించుకున్న తెలంగాణను తమ స్వప్రయోజనాల కోసం కెసిఆర్ వాడుకున్నారు.ఈ క్రమంలోనే కెసిఆర్‌ను గద్దె దించాలని, కుటుంబ పాలనను పక్కన పెట్టాలన్న నినాదంతో కాంగ్రెస్, బిజెపిలు పోరాడాయి. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండరన్న విషయం తేలిపో యింది. సమస్యలపై ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ టిఆర్ఎస్ ఇంతగా నష్టపోయేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలాగే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అధికారం చేజారక ఇప్పుడు సెంటిమెంట్‌ను రెచ్చగొడితే ఓట్లు రాలే పరిస్థితి లేదు. ఆరు దశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారని గుర్తించాలి. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలకు అందించడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారని అనడంలో సందేహం లేదు. సిఎం అయిన తరవాత అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందారాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు దారులు వేయాలని చూశారు. నీటిపారుదల, ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆయన చర్యలు తీసుకున్నట్లు కనిపించారు తప్ప ఎలాంటి పురోగతి లేదని తేలింది.అందుకే ఇప్పుడు కెసిఆర్ అవినీతిపై ఎందుకనో పెద్దగా ప్రజల్లో స్పందన కనిపించడంలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తుల కు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా మిగిలింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అమలుచేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం ఎదుటి వారిని తిటటడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. అటు విపక్షాలు కూడా ఇదే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో కవితను అరెస్ట్ చేసినా ప్రజల్లో ఆందోళన కానరావడం లేదు.

# మాస్ట్రో కళాశాల వీడ్కోలు వేడుకలు

కోరుట్ల మార్చ్ 16 (ప్రజామంటలు):



పట్టణంలోని మాస్ట్రో బాలికల జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ.... విద్యను అర్థించే వాడు విద్యార్థి విద్యవల్ల వినయం వస్తుందని కావున విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఇంటర్ మీడియట్ విద్య అనేది విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పి జీవితాన్ని సరియైన మార్గంలో నడిపేదిగా ఉంటుందని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్, ప్రైవేట్ పాఠశాలల కరస్పండెంట్లు సత్యనారాయణ, చౌకి రమేష్, భారీ, దీపక్, మహాదేవ్ మరియు రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.



# 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

గొల్లపల్లి మార్చ్ 16 (ప్రజామంటలు):



జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాపల్లి లో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని మాజీ సర్పంచ్ నల్లశ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జీవితంలో ఉన్నత స్థానంలోకి ఎదగాలంటే 10వ తరగతి మూలం కాబట్టి ఈ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని మీరందరూ ఉన్నత స్థానంలో ఉండాలని అందుకోసం మీరు కష్టపడి చదవండి అని తెలియజేశారు. విద్యార్థులందరూ పరీక్షలు చక్కగా రాసి రాపల్లి గ్రామాన్ని మండలంలో ప్రథమ స్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, కడియం ఫౌండేషన్ చైర్మన్, కడియం కావ్య

ధర్మసాగర్ మార్చ్ 16 (ప్రజామంటలు):



బి.అర్.ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి, కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య ధర్మసాగర్ మండల కేంద్రంలోనీ సుష్మిత గార్డెన్స్ లో గంటే స్వరూప - సంపత్ కుమార్తె చైతన్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయ నమునా ప్రతిమల పంపిణీ

సికింద్రాబాద్ మార్చ్ 16 (ప్రజామంటలు):



సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ ప్రాంతంలో శనివారం స్థానిక బీజేపీ నాయకులు పలువురు ప్రముఖుల నివాసాలకు వెళ్ళి అయోధ్య శ్రీరామమందిర నమునా ప్రతిమలను బీజేపీ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, నాయకులు ఎస్.రాజు, కిషన్, ఏ. శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ప్రమోద్ రెడ్డి

వేలేర్ మార్చ్ 16 (ప్రజామంటలు):



వేలేరు మండలం పీచర గ్రామంలో ఇటీవల మరణించిన బత్తిని వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయంగా రఘునాయకుల ప్రమోద్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు: మారబోయిన రాజు, బాలవికాస వాటర్ ప్లాంట్ అధ్యక్షుడు ఎడపల్లి సిద్ధులు, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు రాజిరెడ్డి, శ్రావణ్ రెడ్డి, ఉప్పుల శ్రీధర్ రెడ్డి, బైరబోయిన శ్రీనివాస్, ఒద్దుల శ్రీకాంత్, రాకేష్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## కవిత అరెస్ట్ కు నిరసనగా బౌద్ధనగర్ లో బీఆర్ఎస్ అందోళన

సికింద్రాబాద్ మార్చ్ 16 (ప్రజామంటలు):



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని నిరసిస్తూ శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి, బౌద్ధనగర్ డివిజన్ లల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. వారాసిగూడ చౌరస్తా వద్ద బౌద్దనగర్ కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని మోదీ, ఈడీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్, కుమార్, మల్లేశ్, సంజీవ్, వినోద్, భాగ్య, సుకుమారి, నందిత, భూలక్ష్మీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్న ఎంపీపీ మేకల స్వప్న

ఎల్కతుర్తి మార్చ్ 16 (ప్రజామంటలు):



బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో పాల్గొన్న ఎంపీపీ మేకల స్వప్న ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద నల్ల బ్యాడ్జిలతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ మాట్లాడుతూ.... ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ బిజెపి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీని అణిచివేసే ప్రక్రియ ప్రారంభించారని కెసు సుప్రీంకోర్టులో ఉండంగా ఇలాంటి దాడులు చేయడం పనికిమాలిన చర్య అని దుయ్యబట్టారు బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఈడి ఐటి సిబిఐ లతో దాడులు చేయించడం ద్వారా తన దారికి తెచ్చుకోవడం కోసం బిజెపికి అలవాటైపోయిందని అన్నారు కండువా కప్పుకోగానే కేసులను పక్కన పెట్టడం బిజెపి నైజం అన్నారు కవిత పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నాగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి. సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, జాగృతి మండల అధ్యక్షులు విక్రం గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, సూరయ్య, వెంకటేష్ యాదవ్, శివాజీ, రాజేశ్వరరావు, సమ్మయ్య, మొగిలి, కమ్రుద్దీన్, వెంకట్రావు, సంపత్ రావు, సాతూరి చంద్రమౌళి, అల్లకొండ రాజు, అంబాల రాజ్ కుమార్, రవి, దేవేందర్ రావు, కమలాకర్ రావు, యూత్ నాయకులు కృష్ణ సాయి, స్వామి, రంజిత్ కుమార్, కార్తీక్, శివ.స్వామి రావు, అనిల్, మహిళ ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బ్రతుకులు

## తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగే భాస్కర్



ఎల్కతుర్తి మార్చ్ 16 (ప్రజామంటలు):

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో రైతన్నకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బతుకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ.... రైతుల మేలు చేసే పార్టీని గెలిపిద్దాం అని కేంద్రంలో రైతు రాజ్యం స్థాపించుకుందామని అన్నారు. దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనకి ఈ అప్పుల బతుకులకు మన ఓటుతో రైతు రాజ్యం స్థాపించుకుంటేనే మనం గౌరవంగా బతకలో అని అన్నారు ఈ సందర్భంగా 5 తీర్మానాలు సమావేశం లో ప్రవేశపెట్టారు. లాభసాటి ధర రైతు పండించిన పంట సాగు ఖర్చులకు మూడు రేట్లు ఎక్కువగా ఉండే విధంగా కనీసం మద్దతు ధర నిర్వహించాలని ఎం ఎస్ పి కి చట్టబద్రత ప్రకటించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని పంట బీమా పథకంలో బీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించి పంట నష్టం జరిగిన నెల రోజుల్లోపు సంబంధించిన రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చట్టం అమలు చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలతో సంబంధం ఉన్న వ్యవసాయ పనులకు సంబంధించిన రైతు 50 శాతం శాతం ఖర్చు భరించే విధంగా అనుసంధానం చేయాలని కోరారు. పంట రుణాలపై రైతులతో పాటు కౌలు రైతులకు సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంటకు రుణాలు అందించాలని అలాగే తప్పించుకోలేని అత్యవసర ఖర్చులు పరిస్థితులు వచ్చినప్పుడు కౌలు రైతులకు పంట రుణాలకు అదనంగా షూరిటీ లేకుండా రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి, నడికూడ మండల అధ్యక్షులు వంకే రాజు, రైతు నాయకులు హింగే రవీందర్, సూకినే సుధాకర్ రావు, పిట్టల మహేందర్, తంగెడ నగేష్, మహేందర్, ఎల్తూరి సామి, కడారి రాజు, ముడిగడప శేషు, ఎర్రబెల్లి సంపత్ రావు, బచ్చు వెంకట్రావు, ఎండి మదర్, ఇరువాల సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన అష్టావధానం

కోరుట్ల మార్చ్ 16 (ప్రజామంటలు):

భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని సినారే కళాభవనంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన అష్టావధానం అలరించింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కంజర్ల రామాచార్య, బట్టు హరికృష్ణలు మాట్లాడుతూ భారతీ సాహిత్య సమితి పుట్టి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. రెండవ రోజు వేడుకలో భాగంగా తెలుగు సాహిత్యంలో అత్యంత ఉన్నతమైన అష్టావధాన ప్రక్రియను ఏర్పాటు చేశామన్నారు. విశ్రాంత ఉపన్యాసకులు డాక్టర్ గంద్ర లక్ష్మణరావు చేసిన అష్టావధానం సాహితీ ప్రియులను రంజింపజేసింది. ఈ సందర్భంగా భారతీ సాహిత్య సమితి ప్రతి ఏడు అందించే స్వర్గీయ డాక్టర్ అందె వేంకటరాజం స్మారక పురస్కారాన్ని లక్ష్మణరావుకు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అందె రాజేంద్ర, భూమేశ్వర్, శివప్రసాద్, ప్రకాష్, భూమయ్య, శ్రీహరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'చలివేంద్రం'

## ప్రారంభించిన న్యాయమూర్తి శ్యాం ప్రసాద్

ధర్మపురి మార్చ్ 16 (ప్రజామంటలు):



కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది తదితరులకు వేసవిలో దాహం తీర్చేందుకు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్ , రామడుగు రాజేష్, గూడ జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, బత్తిని ఇంద్రకరణ్, కస్తూరి శరత్, ఎస్ఐ ఉదయ్ కుమార్, ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభం

కొడిమ్యాల మార్చ్ 16 (ప్రజామంటలు):




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ.... ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నారని కొనియాడారు. ఈ శిబిరంలో భాగంగా ఏడు రోజులపాటు వివిధ నిర్మాణాత్మక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్ ఎస్ ఎస్ శిబిరాలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ శిబిరం ప్రారంభ కార్యక్రమం సభాధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ గోపికృష్ణ మాట్లాడుతూ.... ఏడు రోజుల శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొడిమ్యాల మరియు కొండాపూర్ గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ పలు సామాజిక అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత పైన సామాజిక అవగాహన ర్యాలీని నిర్వహిస్తూ గ్రామీణులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బాలకృష్ణారెడ్డి, గ్రామం మాజీ ఉపసర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, తిరుమలాపూర్ ఎంపీటీసీ బసనవేని మహేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుపతి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపికృష్ణ, కే. సతీష్ కుమార్ అధ్యాపకులు బి. మహేష్, రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గంగపుత్రుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

## కాంగ్రెస్ ఫిషర్మెన్ నియోజకవర్గ అద్యక్షుడు, ఇట్యాల రాజేందర్

కోరుట్ల మార్చ్ 16 (ప్రజామంటలు):



గంగపుత్రుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ ఫిషర్మెన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఇట్యాల రాజేందర్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎన్నిసార్లు పోరాటాలు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే గంగపుత్ర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము అంటేనే బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా నిరుపేదలైన గంగపుత్రులు అభివృద్ధి చెందుతారని తెలిపారు. గంగపుత్ర కార్పొరేషన్ ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గంగపుత్రుల స్థితి గతులు, వారు పడుతున్న బాధలను చెప్పి గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పిషర్మెన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడిన వంద రోజుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, చేయూత పథకం, పది లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల సహాయం అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా 500 కే ఉచిత సిలిండర్ మహిళలకు వడ్డీ లేని రుణాలు రుణ బీమా పథకాలు అమలు పరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫీషర్మెన్ స్టేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, కల్వకుంట్ల సుజిత్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పీఎం గారూ.. 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఏమైంది?

## మాదిగలకు ఇచ్చిన మాట మరిచినట్టేనా?

భీమదేవరపల్లి మార్చ్ 16 (ప్రజామంటలు):



తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ముల్కనూర్ లో సంఘ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %%%. భారతదేశంలో 10 సం.లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాదిగల ఓట్ల కోసం 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి, ఇప్పటివరకు వర్గీకరణ చేయకపోవడం వెనక ఆంతర్యమేంటో తెలుపాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణమాదిగ గత 30 సం.లుగా మాదిగ జాతి కోసం సుదీర్ఘమైన పోరాటాలు జరుగుతుంటే కేవలం మాదిగల ఓట్ల కోసమే ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ అంశం ఎత్తుకున్నట్లుగా అనిపిస్తుందని అన్నారు. హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధాని మోడీ హాజరై, లక్షలాదిమంది మాదిగల ముందు వర్గీకరణ అంశంపై మాట ఇచ్చి మరిచిపోయారని ఎద్దేవా చేశారు. తక్షణమే వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత కల్పించి మాదిగ జాతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. లేకుంటే రాబోయే ఎంపీ ఎలక్షన్లో మాదిగల సత్తా చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమములో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, మండల కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి, గంగారపు రవి, మాడుగుల యాదగిరి, బెజ్జంకి సారయ్య, బెజ్జంకి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపట్నంలో పోషణ పక్వాడ

గొల్లపల్లి మార్చ్ 16 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన ఆహారంపై తల్లులకు, పిల్లలకు పెట్టే అనుబంధ పోషకాహారం గురించి, తల్లులలో ఉన్న రక్తహీనత, పిల్లల బరువులు గురించి తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడి టీచర్లు వి. రమాదేవి, స్వప్న, జలజ, ఎస్. రమాదేవి, తల్లులు పాల్గొన్నారు.



జగిత్యాల బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శనివారం ఉదయం బల్దియా పారిశుద్ధ్య కార్మికులకు వీధుల్లో, రోడ్లపైన పరిశుభ్రంగా ఉండేందుకు చైర్పర్సన్ చీపిర్ల పంపిణీ చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఓటు ఆవశ్యకత, మానవ హారం





గొల్లపల్లి మార్చ్ 16 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఓటు విలువను తెలుపుతూ మానవ హారం ఏర్పాటు చేసి తదనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ప్రజలకు ఓటు విలువను తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నికలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తో పాటుగా వైస్ ప్రిన్సిపల్ కె. నగేష్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయినీ పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారులల హక్కుల దినోత్సవం

### విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



వేలేరు మార్చ్ 16 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలోని శనివారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల వేలేరు గ్రామము జిల్లా హనుమకొండలో డాక్టర్ అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరపడం జరిగింది. యీ కార్యక్రమం లో డీసీఐసీ అధ్యక్షులు హనుమకొండ జిల్లా వారు "ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్" అనే అంశం పై వివరముగా విషదీకరించడము జరిగింది. అంతేకాకుండా వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు గురించి విద్యార్థులకు సవివరముగా చెప్పారు. యీ కార్యక్రమములో కన్స్యూమర్ ఆక్టివిస్ట్స్ కందుకూరు విజయరావు, చేరాల సర్వేషం, హనుమకొండ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ బండ కాళిదాసు, పాఠశాల ఉపాధ్యాయురాలు శారద, దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఠాకూర్ రతన్ సింగ్, చేరాల సర్వేషం, బండ కాళిదాసు, కందుకూరు విజయరావు ను ఈ సందర్భంగా సన్మానించారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

### ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్



హైదరాబాద్ మార్చ్ 16 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరిగిన కేబినెట్ సమావేశంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కులాలను గుర్తిస్తూ, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ తెలిపారు. శనివారం హైదరాబాద్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ%శ్రా%. మొదటిసారిగా ముదిరాజ్ ల అభివృద్ధికి ప్రత్యేక మైన కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజ్ కుల బంధువుల తరపున అభినందనలు తెలిపారు. ఇందుకు సహకరించిన మంత్రి వర్గానికి, బిసిశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గీత కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ



ఇబ్రహీంపట్నం మార్చ్ 16 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్ గౌడ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు, జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... జగిత్యాల ఏ గ్రామంలోనైనా గీత కార్మికులకు గుర్తింపు కార్డులు తప్పులున్న, కొత్తవి కావాలన్నా అందరికీ తొందరలోనే గుర్తింపు కార్డులని ఇప్పిస్తానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, కానిస్టేబుల్ రామ్ చరణ్, గౌడ సంఘ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బత్తిని మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్ ఎమ్మెల్యే కడియం

### కవిత అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

వేలేర్ మార్చ్ 16 (ప్రజామంటలు): జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ను నిరసిస్తూ స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో చేపట్టిన కార్యక్రమంలో లిస్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో బయలుదేరి నేషనల్ హైవేపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... లోకసభ ఎన్నికల ముందు భారత రాష్ట్ర సమితిని మానసికంగా దెబ్బతీయలని ఆలోచన తో కుట్రపన్నుతున్నారని ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం భారత రాష్ట్ర సమితి పార్టీ ని అనగదొక్కే క్రమం లో బాగమేనని అన్నారు. సికింద్రబాద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ, అదే రోజు ఈడీ లు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ప్రజాస్వామ్య వాదులందరు దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కొద్దీ శాతం ఓట్లతో మాత్రమే బిఆర్ఎస్ ఓడిందని తెలిపారు. తెలంగాణలో బారాస పటిష్టంగా ఉందన్నారు. మానసికంగా కృంగదీయడం కోసమే ప్రతిపక్షాలను కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలు చేర్చుకుంటున్నాయన్నారు. స్టేషన్ ఘనపూర్ కార్యకర్తలందరు భారత రాష్ట్ర సమితి వెంటే ఉన్నామన్నారు. ప్రజల పక్షాన మా గొంతు ఎత్తుతామని ,బిజెపి దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. 370 సీట్లు గెలిచిన బిజెపి కి అభ్యర్థులు దొరకక అభ్యర్థులను వివిధ పార్టీల నుండి చేర్చుకోవడం సిగ్గు చేటని దుయ్యాబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే, రైతుల పైన ప్రేమ ఉంటే వాళ్ళ పంటలకు నీరిచ్చి రైతులను కాపాడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతుల కోసం, హక్కుల కోసం పోరాడుతామన్నారు. అనంతరం ధర్నా కేంద్రం నుండి ఘనపూర్ శివునిపల్లి రోడ్డు గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సేవా సమితి సేవలు గ్రేట్



సికింద్రాబాద్ మార్చ్ 16 (ప్రజామంటలు): ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయాన్ని మహిళలకు అందించే సదుద్దేశ్యంతో గత 8 ఏండ్ల క్రితం ఏర్పడిన మహిళా సేన సేవ సమితి సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బేగంపేట సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన మహిళా సేన సేవ సమితి 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ గత 8 ఏండ్లుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, మహిళా చైతన్య కార్యక్రమాలపై ప్రెసిడెంట్ సంధ్యాలక్ష్మీ వివరించారు. అందరి సహాకారంతో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసి, ఉత్తమ సేవలందించిన మహిళలను సన్మానించారు. కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శ్రవణ్ కుమార్, ఆర్.ఎస్.ఎస్. నాయకులు టీకారం, మహేశ్ , టీ. శ్రావణ్, వెంకటేశ్ యాదవ్, సాహితీ, భరత్ కుమార్ లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, కర్ర శ్రీధర్ రెడ్డి



హుజూరాబాద్ మార్చ్ 16 (ప్రజామంటలు): ఈనెల 18వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థులకు ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్ సదుపాయం లాంటి అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరడం జరిగింది.అలాగే ప్రతి పరీక్ష సెంటర్లో వైద్య బృందం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ లాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామం నుండి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టిసి అధికారులకు తెలియజేశారు.

## ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాలలో ట్రాఫిక్ ఆంక్షలు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): ప్రధాని నరేంద్ర మోదీ మార్చి నెల 18న జగిత్యాల లో బహిరంగ సభ సందర్భంగా పలు ఏరియాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కేంద్రం లోనికి ఆదివారం సాయంత్రం ను%శీ%డి సోమవారం సాయంత్రం వరకు భారీ వాహనాల అనుమతి లేదు అన్నారు. ఆదివారం, సోమవారం ఎటువంటి డ్రోన్లు పట్టణంలో ఎగురవేయడానికి అనుమతి లేదు అన్నారు. అదే రోజు ఎస్ఎస్ సి పరీక్ష ఉండటంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వీలైనంత త్వరగా చేరుకొవాలని సూచించారు.

ట్రాఫిక్ డైవర్షన్:

కరీంనగర్ నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది.నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు తాటిపల్లి బైపాస్ ద్వారా ధరూర్ పెద్ద కెనాల్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది.ధర్మపురి నుండి కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ వైపు వెళ్ళవలసి ఉంటుంది.కరీంనగర్ నుండి ధర్మపురి వైపు వెళ్లేవారు తమ వాహనాలను ధరూర్ పెద్ద కెనాల్ వైపు నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా పొలాస వైపు వెళ్ళవలసి ఉంటుంది.ధర్మపురి నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి ఎంపి అరవింద్ సమక్షంలో బీజేపీ లో చేరిక





జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): భారతదేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా, మైనారిటీల మెప్పుకోసం మోడీ ని చులకన చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేస్తున్న మత రాజకీయాలను నిరసిస్తూ. జీవన్ రెడ్డి హిందూవ్యతిరేక ధోరణిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మోడీ నాయకత్వం మీద విశ్వాసంతో భారతీయ జనతాపార్టీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఆధ్వర్యంలో చేరుతున్న పద్మ రమేష్, జెడ్పీటిసి మరియు శ్రీపాత రమేష్, ఎక్స్ పాక్స్ చైర్మన్ లను కండువ కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగన్న. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ పార్లమెంట్ ప్రభావరీ వెంకటరమణి, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గద్దె భూమన్న, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, జగిత్యాల పట్టణ అధ్యక్షులు రాంగోపాల్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మమత, భానుప్రియ, పద్మ, మధురిమ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### 7 నెలల పిఆర్సీ బకాయిలు విడుదల చేయాలి - 18 నుండి నల్ల బ్యాడ్జీలతో నిరసన

### 25 నుంచి సమ్మెకు వెళ్తాం- సెకండ్ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, పడాల మమత వెల్లడి



జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించకున్న విధులు నిర్వహిస్తున్న అత్యవసర విభాగాన్ని విస్మరించడం తగదని వెంటనే జీతాలు చెల్లించాలని సెకండ్ ఏ ఎన్ ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోటిలోని ఎన్ హెచ్ ఎం కార్యాలయంలో సి ఎఫ్ డబ్ల్యు కమిషనర్ కర్ణన్ కు ఎన్ హెచ్ ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బూర నరేష్ కుమార్, 2వ ఏ ఎన్ ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత, ప్రధాన కార్యదర్శి. కోయేరే అనురాధ, కోశాధికారి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కవిత, ఆర్ బిఎస్ కె డాక్టర్లు, ఫార్మసిస్టులు నాయకులు కలిసి శనివారం వినతిపత్రం ఇచ్చారు. వెంటనే 3 నెలల జీతాలు, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని లేదంటే ఎన్ హెచ్ ఎం జాయింట్ ఆక్షన్ కమిటీ తరపున ఎన్ హెచ్ ఎంలో ఉన్న అన్ని క్యాడర్ల ఉద్యోగులం కలిసి ఈనెల 18 న బ్లాక్ బ్యాడ్జిలతో నిరసన తెలుపుతామని,ప్రభుత్వం పట్టించుకోకుంటే 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగుల పక్షాన పడాల మమత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవిత, మణి, హైమవతి, శ్యామల, పద్మ, జ్యోతి, మమదేవి, శైలజ, వసంత, సుప్రియ, సమీ, తిరుమల్ రెడ్డి, మేరీ తో పాటు వివిధ కేడర్లకు సంబంధించిన 70 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సభ ఏర్పాట్లు పరిశీలించిన బిజెపి సీనియర్ నాయకులు



జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అందరూ విజయ సంకల్ప సభ ప్రాంగణాన్ని సందర్శించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు సోమవారం జరగబోయే విజయసంకల్ప సభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉన్నందున మరి జగిత్యాల ప్రజలందరూ పట్టణ పుర ప్రముఖులు కార్యకర్తలు జిల్లా నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని సభన విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు సిపెల్లి రవీందర్, లింగంపేట్ శ్రీనివాస్ అన్నార్ సుధాకర్ , చీటీ శేఖర్ రావు, మాడిసెట్టి మల్లేశం, లింగాల శ్రీకాంత్ రావు , ఠాకూర్ కిషోర్ సింగ్ , శ్రీనివాస్, విద్యా ఠాకూర్ , రాజు, ఎడమల వెంకన్న, శేఖర్, కురుమచలం సతీష్ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సీనియర్ బిజెపి నాయకులు




జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేయడం నిరసిస్తూ శుక్రవారం జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని చెప్పుతో కొడుతూ దగ్ధం చేసి అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస నాయకుల స్థాయికి తగదని బిజెపి నాయకులు బారాస నాయకులపై స్థానిక పోలీస్ స్టేషన్లో భారాస నాయకుల పై ఫిర్యాదు చేశారు .ప్రపంచ దేశ అధినేతలు నరేంద్ర మోడీ పాలన విధానాన్ని మెచ్చుకుంటూ ప్రపంచవ్యాప్తంగా నరేంద్ర మోడీ గౌరవ ప్రతిష్టలు పొందుతున్న తరుణంలో భారాస నాయకులు స్థాయి మరిచి వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు. శనివారం సీనియర్ బిజెపి నాయకులు బారాస నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం స్థాయికి సరి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిపెల్లి రవీందర్, ఆంకారి సుధాకర్, లింగంపేట శ్రీనివాస్ తదితరులున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు నూతనంగా ఉత్సవ కమిటి నియామకం- చేర్మెన్ గా జక్కు రవీందర్



జగిత్యాల మార్చ్ 16 (ప్రజామంటలు): మార్చ్ 20 తేదీ నుండి ప్రారంభం కానున్న జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబందించి 13 మంది సభ్యులతో కూడిన నూతన ఉత్సవ కమిటీని శనివారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబందించి ఉత్సవ కమిటీలో కమిటీ చేర్మెన్ గా జక్కు రవీందర్, సభ్యులుగా తమను నియమించినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శరవేగంగా ఒసేయ్ అరుంధతి నిర్మాణం





వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా 'ఒసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వ్రతం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఒసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.



## రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు

వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మి. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.


## ఉస్తాద్ భగత్ సింగ్‌పై ఆసక్తికర పోస్ట్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ రూపొందిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని రెండేళ్ల క్రితమే ప్రకటించారు. అయితే దీనిపై అప్‌డేట్ వచ్చి చాలా రోజులు కావడంతో రకరకాల రూమర్స్ వినిపించాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ ఫ్యాన్స్‌లో జోష్ పెంచేలా ఓ పోస్ట్ పెట్టింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి మీరు ఊహించని అప్‌డేట్ రానుంది. సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వస్తుందని తెలియడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. 'టీజర్ ఉంటుందా', 'కొత్త పోస్టర్ విడుదల చేస్తారా' అని రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. దీనికి హరీశ్ శంకర్ కూడా రిప్లై ఇస్తూ 'నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. పవన్ కల్యాణ్ పోలీస్ అధికారిగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తర్వాత పవన్-హరీశ్ శంకర్ కాంబోలో వస్తోన్న పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల హరీశ్ శంకర్ ఓ ఇంటర్వ్యూలో పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడుతూ.. 'గబ్బర్ సింగ్' సమయంలో ఆయన ఎంత ఎనర్జీతో ఉన్నారో.. ఇప్పటికీ అదే ఎనర్జీతో ఉన్నారు. సినిమా అంచనాలకు మించి ఉంటుంది' అన్నారు. దీంతో ప్రేక్షకుల ఆసక్తి రెట్టింపు అయింది.

## విడుదలకు సిద్ధం అవుతున్న ఫ్యామిలీస్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.




## పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించ నున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.




# కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ

టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఎ÷-లాష్‌బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్‌దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు. 'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్‌లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. 'కాక్‌టైల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్‌లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్‌గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.



## వైభవంగా వెంకటేశ్ కూతురు వివాహం

టాలీవుడ్ సీనియర్ నటుడు దగ్గుబాటి వెంకటేష్ రెండో కుమార్తె హవ్యవాహిని వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. విజయవాడకు చెందిన డాక్టర్ పాతూరి వెంకటరామారావు కుమారుడు డాక్టర్ నిషాంత్ తో కలిసి హవ్యవాహిని ఏడడుగులు వేసింది. రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వివాహ వేడుక జరుగగా.. ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కాగా ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఓం భీమ్ బుష్ ట్రైలర్ విడుదల

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హీరోలుగా.. 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. టీజర్, ఫస్ట్ సింగిల్‌తో పాజిటివ్ ఇంప్రెషన్‌ని క్రియేట్ చేసిన ఈ సినిమా నుంచి తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.




# రోహిత్ శర్మ గొప్ప లీడర్..

## కెప్టెన్సీ నుంచి తొలగించడం షాక్‌కు గురి చేసుంటుంది! - భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 మరో 7 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న టోర్నీ మొదటి మ్యాచ్ చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఇక మార్చి 24న గుజరాత్ టైటాన్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది. అయితే ఈ సీజన్‌లో ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రోహిత్ శర్మ ఎలా ఆడతాడు?, ఐదుసార్లు ఛాంపియన్ అయిన జట్టును కొత్త నాయకుడు హార్దిక్ పాండ్యా ఎలా నడిపిస్తాడు? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ముంబై నిర్ణయంపై తాజాగా భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ స్పందించాడు. రోహిత్ శర్మ ఛాంపియన్ ప్లేయర్ అని, గొప్ప లీడర్ అని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. ఒక్కసారిగా కెప్టెన్సీ నుంచి తొలగించడం రోహిత్‌ను దిగ్భ్రాంతికి గురి చేసి ఉంటుందన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో ఐపీఎల్ డైలీ షోలో హర్భజన్ మాట్లాడుతూ%శా% 'రోహిత్ శర్మ ఛాంపియన్ ప్లేయర్, గొప్ప లీడర్. ముంబైని అతడు ఐదు సార్లు విజేతగా నిలిపాడు. భారత జట్టుకు అద్భుత విజయాలు అందించాడు. ఒక్కసారిగా కెప్టెన్సీ నుంచి తొలగించడం అతడిని దిగ్భ్రాంతికి గురి చేసి ఉంటుంది. భవిష్యత్తు కోసం ముంబై ఆ నిర్ణయం తీసుకొని ఉండొచ్చు' అని అన్నాడు. 'ముంబై జట్టు విజయాల్లో తప్పకుండా రోహిత్ శర్మ భాగస్వామ్యం అవుతాడని ఆశిస్తున్నా. రోహిత్ ఓ సాధారణ ప్లేయర్‌గా ముంబై జట్టులోకి అడుగు పెట్టి.. గొప్ప నాయకుడిగా ఎదిగాడు. తన కెప్టెన్సీ సామర్థ్యం గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే సడెన్‌గా ముంబై ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందో తెలియదు కానీ భవిష్యత్తులో మెరుగైన పనితీరు కోసం మార్పు చేసి ఉండొచ్చు. గుజరాత్ టైటాన్స్‌ను తొలి సీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలిపిన హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసుకుంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అతడు జట్టుకు అదనపు బలం చేకూరుస్తాడు. నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవడంలో హార్దిక్ ముందున్నాడు' అని హర్భజన్ పేర్కొన్నాడు.







## యూఏఈలో ఐపీఎల్ 2024 ద్వితీయార్థం!

### సార్వత్రిక ఎన్నికల కారణంగా మార్పు

ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ద్వితీయార్థం యూఏఈలో జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికలతో ఐపీఎల్ మ్యాచ్‌ల తేదీలు క్లాష్ అయ్యే అవకాశం ఉన్నందున టోర్నీ యూఏఈకి తరలిపోనుందట. ఇప్పటికే బీసీసీఐ ఉన్నతాధికారులు దుబాయ్‌కి వెళ్లారని, అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమయితే భారత అభిమానులకు షాక్ అనే చెప్పాలి. 'భారత ఎన్నికల సంఘం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంది. ఆ తర్వాత ఐపీఎల్ 2024 మ్యాచ్‌లను దుబాయ్‌కి తరలించాలా? వద్దా? అనే దానిపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతం కొంతమంది బీసీసీఐ ఉన్నతాధికారులు దుబాయ్‌లో ఉన్నారు. ఐపీఎల్ ద్వితీయార్థం దుబాయ్‌లో జరిగే అవకాశాలు ఉన్నాయి' అని బీసీసీఐ సంబంధిత వర్గాలు తెలిపాయి. వీసాల కోసం ప్లేయర్స్ తమ పాస్‌పోర్ట్‌లను ఇవ్వాలని కొన్ని ఫ్రాంచైజీలు ఇప్పటికే కోరినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఈరోజు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.సార్వత్రిక ఎన్నికల కారణంగా 2014 ఐపీఎల్ ప్రథమార్థం యూఏఈలోనే జరిగిన విషయం తెలిసిందే. కరోనా మహమ్మారి సమయంలోనూ రెండేళ్లు యూఏఈలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి. యూఏఈలోని దుబాయ్, అబుదాబి, షార్జాలలో గతంలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి. 21 మ్యాచ్‌లతో కూడిన ఐపీఎల్ 2024 తొలి అర్ధభాగం షెడ్యూల్‌ను బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. ఈ షెడ్యూల్‌లో చివరి మ్యాచ్ ఏప్రిల్ 7న లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరగనుంది. మార్చి 22న చెన్నైలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సీజన్ ప్రారంభమవుతుంది.

## ప్రారంభ మ్యాచ్‌లకు దూరం కానున్న మతీష్ పతిరానా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ప్రారంభం కాకముందే, చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కొత్త ఆందోళన మొదలైంది. ఈ సీజన్ ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు జట్టులోని ప్రముఖ ఫాస్ట్ బౌలర్ అందుబాటులో ఉండడు. మరోవైపు, చెన్నై ఓపెనర్ కూడా మ్యాచ్‌ల మొదటి అర్ధభాగానికి దూరం కానున్నాడు. ఐపీఎల్ ప్రారంభం కాకముందే, డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఒకదాని తర్వాత ఒకటి షాక్‌లను ఎదుర్కొంటోంది. టోర్నీ ప్రారంభానికి ఇంకా రెండ్రోజులు మిగిలి ఉండగానే సీఎస్‌కే కీలక పేసర్ మతీష్ పతిరానా గాయపడ్డాడు.గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు పతిరానా దూరమయ్యాడు. అయితే, ఐపీఎల్ ప్రారంభం నాటికి అతడు పూర్తిగా కోలుకోలేడని తెలిసింది. అందువల్ల సీఎస్‌కే జట్టు తొలి కొన్ని మ్యాచ్‌లకు మతీష్ పతిరానా అందుబాటులో లేకపోవడం ఖాయమైంది. అంతకుముందు, చెన్నై ఓపెనర్ డెవాన్ కాన్వే గాయపడ్డాడు. ఎడమ బొటన వేలికి గాయం కావడంతో అతను మే వరకు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. అందువల్ల, ఈసారి ఐపీఎల్ మొదటి అర్ధభాగానికి కాన్వే అందుబాటులో ఉండడు. సీఎస్‌కే జట్టులో అగ్రగామి పేసర్‌గా ఉన్న మతిషా పతిరనా కూడా గాయపడ్డాడని, అతను కూడా ఓపెనింగ్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అధికారి ఒకరు తెలిపారు. ఈసారి ఐపీఎల్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు: ఎంఎస్ ధోని (కెప్టెన్), మొయిన్ అలీ, దీపక్ చాహర్, డెవాన్ కాన్వే, తుషార్ దేశ్‌పాండే, శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్, రాజవర్ధన్ హంగర్‌గేకర్, రవీంద్ర జడేజా, అజయ్ మండల్, ముఖేష్ చౌదరి, మతిష్ పతిరణ, అజింక్యా రహానే, అజింక్యా , ఎం. , నిశాంత్ సింధు, ప్రశాంత్ సోలంకి, మహేష్ తీక్షన్, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వీ, ముస్తాఫిజుర్ రెహమాన్, అవనీష్ రావు, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వీ, అవనీష్ రావు ఆరవెల్లి.

## ఐపీఎల్ 2024లోకి 'అన్‌సోల్డ్' స్టీవ్ స్మిత్..



గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలంలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ అన్‌సోల్డ్‌గా మిగిలిన విషయం తెలిసిందే. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన స్మిత్‌ను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అయితే వేలంలో అన్‌సోల్డ్‌గా ఉన్న స్మిత్.. ఐపీఎల్ 2024లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ సీజన్‌లో అతడు బ్యాటర్‌గా బరిలోకి దిగడం లేదు.. కామెంటేటర్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లీష్ కవరేజ్ కోసం వ్యాఖ్యాతల జాబితాను స్టార్ స్పోర్ట్స్ ఈరోజు ప్రకటించింది. ఇందులో స్టీవ్ స్మిత్ పేరు కూడా ఉంది. స్టీవ్ సహా ఎందరో మాజీలు కామెంటేటర్‌గా వ్యవహరించనున్నారు. స్మిత్, బ్రాడ్, స్టెయిన్, కల్లిస్, మూడీ, కాలింగ్‌వుడ్, గవాస్కర్, లారా, రవిశాస్త్రి, హేడెన్, పీటర్సన్, క్లార్క్, మంజ్రేకర్, ఫించ్, బిషప్, నైట్, కటిచ్, మారిసన్, మోరిస్, బద్రీ, కేటీ, స్వాన్, దీప్ దాస్‌గుప్తా, భోవాగ్వాలే , అంజుమ్, మురళీ కార్తీక్, రామన్, రోహన్, గంగా, హోవార్డ్, జెర్మనోస్‌లు ఇంగ్లీష్ వ్యాఖ్యానం చేయనున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కూడా కామెంటేటర్‌గా వ్యవహరించనున్నాడు. తెలుగు కోసం రాయుడు వ్యాఖ్యానం చేయనున్నాడు. రాయుడు గతేడి ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. మిథాలీ రాజ్, ఎంఎస్కే ప్రసాద్, వేణుగోపాల్ రావు కూడా తెలుగు కామెంటరీ చేయనున్నారు. పలు భాషల కోసం మాజీలు వ్యాఖ్యానం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితాను స్టార్ స్పోర్ట్స్ తమ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఐపీఎల్ 2024 మార్చి 22 నుంచి ఆరంభం అవుతున్న విషయం తెలిసిందే..

## మరో రికార్డుకు ఒకే ఒక్క

# అడుగుదూరంలో విరాట్ కోహ్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ ఎడిషన్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెన్నైలోని %హీూ% చిదంబరం స్టేడియంలో తలపడనున్నాయి. దీంతో జనవరిలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడో టీ20 తర్వాత విరాట్ కోహ్లి తొలిసారి క్రికెట్ యాక్షన్‌కు తిరిగి వచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్‌లో కోహ్లీ ఇప్పటికే ఎన్నో రికార్డులు సృష్టించాడు. 17వ ఎడిషన్‌లో కూడా భారీ మైలురాయిని సాధించేందుకు సిద్ధంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్ కెరీర్‌లో 50 అర్ధ సెంచరీలు చేశాడు. అతను ఇప్పుడు లీగ్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్‌తో కలిసి అత్యధికంగా ఆడిన భారత ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం, %జూఖ%తో జరిగే తొలి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కేవలం ఒక అర్ధ సెంచరీ సాధించగలిగితే, అతను %×ూా% చరిత్రలో అత్యధిక అర్ధ సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా అవుతాడు. కోహ్లీ తన అర్ధ సెంచరీల సంఖ్యను 51కి చేర్చుకుంటాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక అర్ధశతకాలు సాధించిన భారతీయుల జాబితాను ఓసారి చూద్దాం. విరాట్ కోహ్లీ– 50, శిఖర్ ధావన్– 50, రోహిత్ శర్మ– 42, సురేశ్ రైనా– 39, గౌతమ్ గంభీర్– 36. ఓవరాల్‌గా విరాట్ కోహ్లీ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక అర్ధ సెంచరీలు చేసిన డేవిడ్ వార్నర్ (61) రికార్డును బద్దలు కొట్టాలంటే కోహ్లీకి మరో 12 అర్ధ సెంచరీలు కావాలి. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్లు డేవిడ్ వార్నర్– 61, విరాట్ కోహ్లీ– 50, శిఖర్ ధావన్– 50, రోహిత్ శర్మ– 42, ఏబీ డివిలియర్స్– 40. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. మెగా టోర్నీ చరిత్రలో 7263 పరుగులు చేసి, ఐపీఎల్‌లో 7,000 పరుగుల మార్కును దాటిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో 7 సెంచరీలతో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2016లో, విరాట్ కోహ్లీ 973 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. అలా చేయడం ద్వారా, అతను ఒకే %×ూా% సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును సృష్టించాడు. అది నేటికీ అలాగే నిలిచి ఉంది. బ్యాట్‌తో కోహ్లీ వ్యక్తిగత విజయాలు ఆకట్టుకుంటున్నప్పటికీ, 16 ఏళ్ల వ్యవధిలో బెంగళూరు జట్టు ఒక్క ఐపీఎల్ ట్రోఫీని కూడా గెలుచుకోలేకపోయింది.

# కొత్త చరిత్రకు సిద్ధమైన బెంగళూరు, ఢిల్లీ జట్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు 16 సీజన్లు ఆడాయి. ఈ ఫ్రాంచైజీకి చెందిన మహిళల జట్లు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2 ఎడిషన్‌లలో పోటీపడ్డాయి. ఈ రెండు జట్లు తొలిసారిగా ఫైనల్‌లో తలపడడం విశేషం. మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్ పోరుకు వేదిక సిద్ధమైంది. ఆదివారం (మార్చి 17) జరిగే ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఫలితంతో ఒక జట్టు తొలిసారి తమ ఖాతాను తెరవనుంది. అంటే, గత 16 ఏళ్లుగా ఈ రెండు ఫ్రాంచైజీలు ఐపీఎల్ టోర్నీ ఆడుతున్నాయి. కానీ ఏనాడూ ట్రోఫీని కైవసం చేసుకోలేదు. ఆర్‌సీబీ జట్టు నాలుగుసార్లు ఫైనల్‌కు చేరుకుని ఫైనల్ మ్యాచ్‌లో తడబడగా, టైటిల్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ రెండుసార్లు తడబడింది. 2009 ఐపీఎల్‌లో తొలిసారిగా ఫైనల్‌లోకి ప్రవేశించిన ఆర్‌సీబీ జట్టు ఓటమి పాలైంది. ఆ తర్వాత 2011, 2016లో ఐపీఎల్ ఫైనల్స్ ఆడినా టైటిల్ గెలవలేకపోయింది. ఇప్పుడు తొలి ట్రోఫీ కలతో ఆర్సీబీ మహిళల జట్టు ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ 2020లో తొలిసారి ఐపీఎల్ ఫైనల్ ఆడింది. కానీ, నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఓడి టైటిల్ కోల్పోయింది. 2023 మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్ ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై ఓడిపోయింది. ఇప్పుడు టైటిల్‌లో నిలిచిన రెండు జట్లు ఫైనల్ ఆడుతున్నాయి. ఇక్కడ గెలిచిన ఫ్రాంచైజీ అవార్డ్ ఖాతాను తెరుస్తుంది. కాబట్టి, ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్ గెలుస్తుందా లేక ఢిల్లీ క్యాపిటల్స్ టైటిల్ గెలుస్తుందా? అనే ప్రశ్నకు ఆదివారం (మార్చి 17) రాత్రి సమాధానం లభించనుంది.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com